# తంజావూరు వీణ

తంజావూరు వీణ తల్చుకున్నప్పుడల్లా తన్మయమైపోతుంది దుర్గ. ఒక్కటే ఒక్క కోరిక...... తీయని కోరిక........ పట్టెమంచంమీద కూర్చుని పగటికలలు కంటూంది. దుర్గకి దుఃఖం పొర్లుకొస్తూంది. వరండాలో వాణి, వనజా...క్షి...రో... కల్యాణిలో దంచేస్తూంది వీణమీద. పిచ్చయ్యా భాగవతార్ ...వాణివీణతో తనో వీణ మేళవింపజేస్తూ మధురస్వరాలతో మత్తెక్కించేస్తున్నాడు. తంజావూరు వీణ— మొన్న నే వాళ్ళనాన్న వాణికి మూడువందలెటి ముచ్చటగా తెప్పించాడట. వాణి ఎంత అదృష్టవంతురాలూ! దానికేనా పెట్టి పుట్టాలి...రోజూ పొద్దున్నే ఏడుగంటలకల్లా వాణి వరండాలో కూర్చుని వాయించుతుంటూ...ఉంటుంది...

“దుర్గ పట్టెమంచంమీద కూర్చుని పగటికలలు కంటూ...ఉంటుంది నాన్న ముందరి వరండాలో కూర్చుని Files తో సతమతమవుతూ— ఉంటాడు అన్నయ్య ఆల్జీబ్రాతో గాబరాపడుతూ...ఉంటాడు. ఇవతల తమ్ముడు ఇంగ్లీషుతో యిల్లెగర కొడుతూ ఉంటాడు. చిట్టిచెల్లాయి చిట్టి బొమ్మల పెళ్ళి చేసుకుంటూ...ఉంటుంది. అవతల అమ్మ వంటతో వరుగైపోతూ... ఉంటుంది తనేమో తంజావూరు వీణకోసం తల్లడిల్లిపోతూ..... ఉంటుంది. ఎప్పుడు కొనుక్కుంటానా? ఎప్పుడు వాయించుకుంటానా?” అని కలలు కంటూంది. ఏమో! ఎప్పుడో! చిన్నప్పటినుంచీ కంటూన్న కలలన్నీ ఎప్పటికి నెరవేరుతాయో ఏమో?

“మా నాన్నకూడా వాణివాళ్ళ నాన్నలాగే పెద్ద ఆఫీసరైతే? నేనుకూడా తప్పకుండా తంజావూరు వీణ కొనుక్కునే దాన్నికదా!” తన జీవితంలో యెప్పటికైనా ఈ కోరిక తీరాల్సిందే......! తనకి పదేళ్ళప్పటినుంచీ గుండెల్లో గూడుకట్టుకున్న ఈ తీవ్రమైన తీయని కోరిక హృదయకుహరంలో తీగలలుకుంటూ వచ్చింది.

తనకి పదోయేట దుర్గ మేనమామగారింటికి మద్రాసు వెళ్ళింది. అప్పుడు ఒకరోజు మామయ్య తన పిల్లలతోపాటు తన్నికూడా పాటకచేరీకి తీసికొని వెళ్ళాడు. అదే ప్రథమం తను పాటకచేరీకి వెళ్ళడం. రసికరంజని హాలంతా క్రిక్కిరిసి యిసుక వేస్తే రాలకుండా వుంది! చీమ కూడా చిటుక్కుమనడంలేదెక్కడా! దుర్గ మామయ్య ప్రక్కనే ముందరిసీట్లోనే కూర్చుంది.

ఆనందం! కాదు. తన్మయమైపోతూంది...

“ఎవరావిడ?”

“ఎవరేమిటే?” వరవీణామృదుపాణి.... వనరుహలోచనురాణి...తియ్యని కంఠం... కమ్మని రాగం ... అమృతాలొలికించే గాత్రం...! “భేష్! భేష్!!” చప్పట్లతోటి తాళాలతోటి హాలంతా మార్మోగిపోతూంది.

**జె. వి. రత్నావళి**

అబ్బ! తంజావూరు వీణ! ఎంతచక్కగా వాయించేస్తూంది!...ఒక్క తీగమీటుతో ఒక్క వెయ్యి హృదయాల్ని మైకం కప్పేస్తుంది! తనుకూడా తప్పకుండా వీణ కొనుక్కోవాలి!

“మామయ్యా! నాకలాంటి వీణ కొనవా?”

“ఓస్! అలాగే!”

శంఖంలోంచి ఓంకారం పుట్టినట్టే కంఠంలోంచి గమకం మేళవిస్తూంది గాత్రం! అంతా పరవశులైపోయి ప్రతిమల్లా వింటున్నారు. మధుర స్వప్నాలతీగలు చుట్టలు చుట్టలుగా చుట్టుకుని తురిమేస్తున్నాయి నా హృదయాన్ని! పాటకచ్చేరి అయిపోయింది.

అంతా బయటికి వచ్చేశాం.

“అమ్మా! నాకూడా అలాంటి వీణ కొనవే” పసి హృదయం పరుగులెత్తింది.

“వీణంత బరువులేవు! అప్పుడే వీణేమిటే” కళ్ళనీళ్లు తుడిచింది అమ్మ.

“పెళ్లయ్యాక మీ ఆయన కొంటారులే!” వెకిలిగా నవ్వుతూ మామయ్య అన్నాడు.

తను వీణ నేర్చుకోవాలంటే పెళ్లైవాలన్న మాట.

తంజావూరు వీణ తల్చుకున్నప్పుడల్లా... తల డిల్లి పోతూంది.

దుర్గకి దుఃఖం పొరుకొస్తూంది.

పసిహృదయంలో పాతుకుపోయిన ఆనాటి మొలక ఈనాడుకూడా ఫలస్వరూపానికి పరుగెడుతూంది. అమ్మకి వంటింట్లో వండడం వడ్డించడం......తనకి పెళ్ళిచెయ్యడం యివితప్ప మరేతాపత్రయం ఉండదు.

నాన్నకి కళ్ళముందు కాగితాలకట్టలు... హృదయంలో పాగమారిపోయిన ఊహాలు ...చెవుల్లో....ఆఫీసరు....హాహాకారాలూ ...తప్ప వీణశృతులు వినిపించనే......వినిపించవు

“ఆఫీసరునయ్యాక కొంటానులే!” ఊరుకోబెట్టేవాడు నాన్న. నాన్న ఆఫీసరెప్పుడవుతాడు? ఆ శుభ ముహూర్తం ఎప్పుడొస్తుందీ? తను తంజావూరు వీణ ఎప్పుడు కొనుక్కుంటుందీ? ఆ శుభ ముహూర్తంకోసరం కళ్ళు కాయలు కాచేలా నిరీక్షిస్తూంది దుర్గ. కాలంకోసరం ఎదురు చూస్తూనే......ఉంది. నిరీక్షిస్తూన్న కొద్దీ ......నిముషాలు యుగాలైపోతున్నాయి! నయనాలు నరాలపటుత్వం తప్పి ముత్యాలు జలజలా రాలుస్తున్నాయి. తంజావూరు వీణ! తల్చుకున్నప్పుడల్లా తన్మయమైపోతూంది ...నాన్న ఆఫీసరవాలి. తంజావూరు వీణ కొనాలి

“నాన్న ఆఫీసరైతేమాత్రం! ఆఫీసరుకి తగ్గ ఖర్చులందుకుంటాయి. అన్నయ్య కాలేజీ చదువు...నీ పెళ్ళి...నాన్నగారి రక్తపు చుక్కలన్నీ పోడగట్టి లెక్కబెట్టి నీకు కట్నం పొయ్యాలి...తప్పదుకదా!”

ఒక్కమాటు దుర్గకి దుఃఖం పొర్లుకొచ్చింది...హృదయంలో అగ్నిపర్వతం బ్రద్దలైంది......గోదావరి గట్లు తెంచుకు ప్రవహించింది...అబ్బ! నాన్నగారి రక్తపు బొట్లు రాలందే తనకి పెళ్ళికాదు! కాకపోతే వచ్చిన నష్టం?...మిన్ను విరిగి మీద పడిపోతుందేమో!......భూకంపం బయలుదేరదుగదా!............ఔను పెళ్ళి చేసుకోకపోతే తన్నెవరు భరిస్తారు? కాళ్ళు కడుపులో పెట్టుకుని పడుక్కుంటే?..... ఛీ! ఏమైనా గానీ వీణ ఛస్తే పెళ్ళిచేసుకోను...అడుగునుంచి మంట బెట్టి మీదినుంచి నీళ్లు పోసినట్లు చిన్నప్పటి నుంచీ కోరికల్ని అణిచిపెట్టి కనకాభిషేకం చేస్తేమాత్రం తనకి ఆనందమా? తన చిట్టి చెల్లాయి పుట్టినప్పుడు అమ్మమ్మ...అల్లిడితో—ఏమమ్మోయి! రెండో మాట

# ★ తంజావూరు వీణ ★

కూడా కట్టడం ప్రారంభించిక" అని అంటుంది. పుట్టిన రోజునుంచీ పెళ్ళికిపాట్లాం కట్టడం తోటే సరిపోతూంది ప్రయత్నం. పెళ్ళీడొచ్చినా చివరికి ప్రయత్నం ప్రయత్నం గానే ఉండిపోతూంది!

"ముష్టాడు పాడుకుంటూ వస్తున్నాడు. స్వేచ్ఛగా ఎలా పాడుకుంటూ తిరుగుతున్నాడో చక్కగా!

ఔను! అదే బాగుంది. ఈ పెళ్ళి చేసుకునేకన్న అలా గుళ్ళో గుడ్డిదై పాడుకుంటూ కూర్చుంటే నలుగురూ తలో కానీ వెయ్యక పోతారా! ఛీ!—తనకన్నీ యిలాంటి పిచ్చి ఊహలే...కాక పోతే యేమిటి? తిండిగుడ్డలకోసరం పెళ్ళిచేసుకోవాలా?... చేసుకోక పోతే తనేం చెయ్యాలి? తనేం ధనవంతురాలు కాదు గదా! కాలుమీద కాలు వేసుకుని కూర్చుందుకు......పోనీ తనకి చదువన్నా వచ్చా సంపాదించుకుని తినడానికి?" పోనీ తను ఏ గుడ్డిదైనా అయిందా? గుళ్ళోకూర్చుని దేవుడికి చెవుడు పోయేలా శ్రావ్యంగా పాడడానికి!...తనకి గాత్రం ఉన్నా సంగీం కూడా రాదు!... దేవుడు ఎంత నిర్దయుడు? ఉ...త్త...రాతి గుండెవాడు. లేకపోతే యేమిటి? అడుగడుగుని అవరోధాలే!......అన్నీ ఆశలే...అవి తీరే అవకాశాలే లేవుగానీ! ఏమైనాసరే ... ఆ ముష్టాడిలాగే ముష్టైనాయెత్తి బ్రతుకుతాను గానీ పెళ్ళిమాత్రం ఛస్తే చేసుకోను!

అయినా అంతా అలాంటి మేళమే!

అసలీమొగాళ్ళంతా యింతే...ఉ...త్త మోసగాళ్లు! వీళ్లెందుకు పెళ్ళి చేసుకోవాలి......ఈ ఆడవాళ్ళకి పెళ్లి చేసుకోవడం తప్ప ఇంకేం చేతగాదుగా!...అందుకే పెళ్ళి చేసుకోవాలి. పెళ్లిమాట జ్ఞాపకం వచ్చినప్పుడల్లా అమ్మ అన్నమాటలు జ్ఞప్తికి వస్తాయి నాన్నగారి రక్తపుచుక్కలు వడగట్టి లెక్క పెట్టి కట్నం పోస్తేనేగానీ తనకి పెళ్లికాదు...! అలాంటి రక్తం పిండుకుత్రాగే రాక్షసుల్నే? పెళ్ళి చేసుకోవడం? ఔను సాక్షాత్తూ రాక్షసులే. కట్నం త్రింగే కలియుగ రాక్షసులు. కాక పోతే...ఏమిటీ...కాకిగోల?...ఆనాడు... దాసుగాడు చూడరాదు! ఏం చేశాడోను. ప్రతి సెలవులకీ వచ్చేవాడు. తన్నెవరు రమ్మన్నారూ? రైలుదిగడం తడవు...వచ్చి పడేవాడు తనదగ్గరికి. విసుగు విరామము లేకుండా రాత్రింబగళ్లు...తిండి తిప్పలు కూడా మరిచిపోయి...పేకాటో...కేరం బోర్డో పెట్టుక్కూర్చుని..ఊపిరి సలపనిచ్చే వాడు కాదు ఆఖరికి ఆటలు ఆడి ఆడి నిద్రాహారాలు కూడా యిక్కడే ప్రారంభించాడు. ఈ వేసవి సెలవుల్లో అయితే మరీను...బొత్తుగా యింటికే వెళ్లడం మానేశాడు కబుర్లతో మాకుటుంబాన్నంతా కనికట్టులా కట్టేశాడు. అన్నయ్య స్నేహితుడు అమ్మా నాన్నామాత్రం ఏమంటారూ? ఓరచూపులు చూసుకుంటూ వచ్చేవాడు చేతిలో సిగరెట్టు వీడూను...

అమ్మకి అతనంటే మరీను...వాళ్ళ తెలిసును.

నాన్న కూడా అంతే ఆలోచించేవాడు కాడు. అలాంటి గారడీగాడు అల్లుడైతే చాలని మురిసిపోయేవారు! పెళ్లి ప్రస్తావన జరిగినప్పటినుంచీ మరీ పిచ్చు పెరిగి పోయాడు. సందు దొరికితే చాలు...కొంగుపట్టుకు లాగి...కోతి చేష్టలు వీడూను. రంగద్దాలలోంచి నఖశిఖపర్యంతం నాణ్యంకట్టేవాడు. వెధవ వికార చేష్టలు... వీడూను. ఆ వేళ అదే ఆఖరిసారి దాసు సెలవులయ్యాక ఊరెళ్లి పోతున్నాడు. "దుర్గా! నీకు త్త...దుర్గాదాసుడు సుమా! ఏదీ-నీ చెయ్యి! ఒట్టు పెట్టుకుంటున్నాను. నిన్ను తప్ప యింకెవ్వర్నీ పెళ్ళి చేసుకో-డీదుర్గాదాసు వెళ్ళొస్తాను! శెలవా?... ఊ!...అను!" అని అనిపించుకుని మరీ రైలెక్కాడు. యేమిటీ శపథాలూ?... ఎందుకు ఈ నిర్బంధనలు? నిట్టూర్పులూను. తనేమన్నా పెదవివిప్పి ప్రార్థించిందా? కాళ్లుపట్టుకుని బతిమలాకిందా? కవ్వించి కాళ్ళదన్నడానికి? అమ్మా, నాన్నా ఉత్త అమాయకులు. అబ్బాయి స్నేహితుడేకదా! అని పొంగిపోయారు. కట్నంలేకుండా అల్లుడొస్తాడేమోనని ఆనందసాగరంలో మునిగి పోయారు.

అది తల్చుకుంటూంటే యిప్పటికీ నాకు అరికాలి మంట...నెత్తి కొస్తూంటుంది. ఆవేళ...అర్ధరాత్రి వేళ...అన్నయ్యా తనూ సినిమాకెళ్ళొచ్చారు. తలుపుతీసింది .. చీకటి చాటునుంచి జడపట్టుకుని గుంజుతున్నాడు. ప్రక్కనే పెద్దతూంకాలువ ఉంది వరానికి వరదలై ప్రవహిస్తూను. కాలుజారితే?...తన గతేం కావాల్సిందీ?...వెంటనే దవడపళ్ళు రాలగొట్టాలనుకుంది తను. కానీ ... మళ్ళీ నలుగురిలోనూ తనకే చిన్నతనమనిపించింది.


ఆ వెళ్ళడం వెళ్ళడం మళ్ళీ కంటికి కనిపిస్తే ఒట్టు. రెండేళ్ళయిందిప్పటికి మొన్న అన్నయ్యకి పెళ్ళిశుభలేఖ వచ్చింది. అమ్మా నాన్నా నిర్ఘాంతపోయారు!...ఈ దుర్గాదాసు దుమ్ముగులిపించేసి ఉండును...... అనవసరంగా అల్లరవడం యిష్టంలేక కానీ! ఔను...ఆడది అల్లరవుతే అవమానంకదూ!

ముల్లొచ్చి అరిటాకుమీద పడ్డా ఆకుకే ప్రమాదం! ఆకొచ్చి ముల్లుమీద పడ్డా ఆకుకే ప్రమాదం!......

ఎటొచ్చీ! ఆడదానికే అవమానం!

అందుచేత జరిగినమోసం నోరెత్తిచెప్పుకుందుకుకూడా అర్హతలేదు ఆడదానికి గుటుక్కున మ్రింగేసి గుక్కెడ పేనలే చచ్చినట్లు పడుండడం తప్ప. గుటకలు మ్రింగుతూ గుడ్లప్ప చెప్పాలి వీళ్ళమోసానికి నలుగురిలోనూ అల్లరిపడితే? మళ్ళీ తనకి పెళ్ళి కాదు ఏమిదౌర్భాగ్యం!......దేవుడు వీళ్ళనేమీ చెయ్యడేం?...అవును.. దేవుడుకూడా ఉ...త్త......మొసగాడేగా!...ఛ...వెధవలు! ఇలాంటివాళ్ళు నెవరూ పెళ్ళిచేసుకుంటారు?...కానీ ... వాణ్ణి...ఆ దాసుగాణ్ణి ...తల్చుకుంటూంటే......తన హృదయం రగిలిపోతూంటుంది. ఉత్త ... రౌడీవెధవ ...ఎన్నికుటుంబాలకిలా ఆరని చిచ్చు అంటించాడో!......తల్చుకున్నప్పుడల్లా

దేశసౌభాగ్యానికి జాతీయ ప్రోత్సాహము ఎంతో అవసరం
అలాగే ఆంధ్రాభ్యుదయానికి ఆంధ్ర సంస్థలను ఆంధ్రులు ప్రోత్సహించుటకూడా చాలా అవసరం.
ఎల్లవేళలా మీఆరోగ్య రక్షణకు వలయు సమస్తమందులను సరసమైన ధరలకు విక్రయించు ఏకైక
ఆంధ్ర సంస్థ
స్వామి సన్స్
మందుల వ్యాపారులు
అబీడ్ రోడ్డు, హైదరాబాదు, (దక్కన్.) ఫోన్: 5498



## 'నేను ముందరే చెప్పాను.'

"అబ్బాయ్. ఏవిట్రా ఈ మార్కులు? నీ ప్రోగ్రెస్ రిపోర్టు నాకేం బాగుండలేదు సుమీ."

"అదే నాన్నా. మేష్టారితో నేనూ చెప్పా! 'మా నాన్నకి ఇది నచ్చదండీ' అని. అయినా సరే చూపించి రమ్మని ఆయన పంతం పట్టాడు."

కడుపు మండిపోతూంటుంది. తన కీమంట చల్లారదు! అందుకే తల్చుకోదు. తలపుకి రాకుండా తనకో తంజావూరు వీణ ఉంటే?...తల్చుకుంటేనే...తన్మయమై పోతూంది. మీరాలా మీటుతుంటూ కూర్చుందును! వాణిలా వాయించుకుంటూ కూర్చున్న తను!...దుర్భర దుఃఖం పొర్లుకొస్తూంది.

వాణీ! ఎప్పుడూ అలా వాయించుకుంటూ కూర్చుంటుంది! తనెప్పుడూ పట్టెమంచంమీద పడుక్కుని పగటికలలు కంటూ .. ఉంటుంది!......నాన్నెప్పుడూ కాగితాలకట్టల్ని కళ్ళకి కట్టేసుకుని ... కూర్చుంటాడు.

అన్నయ్యెప్పుడూ ఆల్జీబ్రాతో అవస్థ పడుతూ ఉంటాడు! అమ్మెప్పుడూ వంటింట్లోనే తిరుగుతూ పోతూ......ఉంటుంది. తనెప్పుడూ తంజావూరువీణకోసరం తహతహలాడుతూ ఉంటుంది. ఆ వేళ ఆ పాటకచేరీలో ఆవిడ ఎంతబాగా...వీణని మేళవింపచేసింది? ఆపడేమైపోయింది...యిప్పుడు? ఆవిడ వీణామృతగానం తప్ప తన వినులకింకేమీ......వినిపించడం లేదిప్పుడు. తన వీణా విలాపం ఎవరితో...చెప్పుకుంటుంది?

తన హృదయ 'వీధినిండా వీణలు...... విపణి వీధినిండా......వీణలు......రేడియోలో...వీణలు......అంతా వీణా ప్రపంచం! తన కళ్ళముందెప్పుడు చూసినా వీణలు కళ్ళకి కట్టినట్లే కనిపిస్తాయి కళ్ళుమూసే కలల ప్రపంచం! కళ్లు విప్పితే వీణా ప్రపంచం! అయినా...తనలాంటి...దరిద్రుల కిలాంటి కోరిక లెందుకియ్యాలి భగవంతుడు?....

చిన్నప్పుడు మామయ్య...అస్తమానూ-అనేవాడు. దీనికంఠం "కోయిలకంఠం" అని, ప్రతి సినిమాకి తీసికొని వెళ్ళేవాడు. తను ఒక్కసారి వింటేచాలు ఏకసంతగ్రాహిలా అక్కడే పాడేసేదాన్ని చిన్నప్పుడు! ఆ వేళ సినిమాలో మామయ్య స్నేహితుడు కూడా నా పాటవిని "ఈ అమ్మాయికి సంగీతం నేర్పించవయ్యా! గానామృతవాహిని అయిపోతుంది." అన్నాడు. మామయ్య మాట్లాడలేదు!...ఔను కందికి లేని దురద కతిపీటకా! తన తలిదండ్రులకే అక్కర లేదు. తన సంగతి! అందులోనూ సంగీతం కోసరం కలవరించేదెవరు? తను ఏ తంజావూరులోనైనా పుట్టివుంటే! ఈ పాటికి ఏ గానకోకిలో అయివుండేది! ... దురదృష్టవశాత్తు ఆంధ్ర దేశంలో పుట్టింది. ఈనగాచి నక్కలపాలు చేసినట్లు మన సంగీతాన్ని అరవల పొద్దులోకి అప్పగించేశారు ఆంధ్రుల ధర్మమా అంటూ!

సినిమాలోకి వెళ్ళిపోతే?......ఏ ప్లేబేక్ సాంగ్సైనా పాడగలేదిగదా! ఏ జిక్కియో! లతామంగేష్కరో!! వాళ్ళకి అమ్మమ్మ అయిపోయి ఉండేది కానీ......ఛీ! మళ్ళీ ఆ వెధవ దాసు...జ్ఞాపకం వస్తున్నాడు! త్యాగయ్య చెప్పినట్లు...ఎంతవారలైనా...కాంత దాసులే! ఎక్కడికి వెళ్ళినా... అందులోనూ...సినిమా రంగంలో దాసులాంటి దౌర్భాగ్యులే అందరూను. తనకింక వీణ ఎలాగొస్తుంది!...ఛీ! తంజావూరు వీణ తల్చుకున్నప్పుడల్లా తన్మయురాలైపోతుంది. త్యాగయ్య ఎంత గొప్పవాడు! రామదాసు ఎంత ధన్యుడు! ఏ నారదుడైనా వచ్చి తనకి కూడా ప్రత్యక్షమై ఏవీణైనా ప్రసాదించకూడదూ!...గంధర్వాంశం ఉంటేనే కానీ గానకళ అందరికీ అబ్బదట! కళకే కరవైపోయింది ఈ కలియుగంలో! కళారాధకులంత కన్నా కంటికి నలుసైపోయారు! ఎక్కడైనా.... తనలాంటి కళకోసరం కలవరించే వాళ్ళుంటే...అది వాళ్ళకి అందరాని పండై కూర్చుంటోంది!

అన్నయ్యకి కాలేజీ ఫీజు కట్టాలి! ... తనకి కట్నమిచ్చి పెళ్ళిచెయ్యాలి! ఒక్కొక్కప్పుడు యింట్లో కుండలు డింకీలు కొట్టే పరిస్థితి యేర్పడుతూంటే...జీవితాలు గడవడమే దుర్లభమై పోతూంటే సంగీత సాహిత్యాలెవరికి కావాలి?

నాన్న ఆఫీసరైతే ఆశలన్నీ ఫలిస్తాయి... ఆ శుభముహూర్తం కూడా అనుకున్నాళ్ళకి రానే వచ్చింది! నాన్న ఆఫీసరయ్యాడు. ఆ వేళ ఆనందం తాండవమాడింది! ఒక్కసారి యిల్లంతా! నాన్న నవ్వాడు ఆ వేళ!......

నాన్న ఆఫీసరయ్యాడు — అన్నయ్యకి వాచీ కావాలి!

నాన్న ఆఫీసరయ్యాడు — తనకేమో తంజావూరు వీణ కావాలి!

నాన్న ఆఫీసరయ్యాడు — తమ్ముడికి స్కూలికి వెళ్లడానికి సైకిలు కావాలి!

నాన్న ఆఫీసరయ్యాడు — అమ్మకేమో గొలుసు కావాలి!

నాన్న ఆఫీసరయ్యాడు — చిటి చెల్లాయికి సిల్కుగౌను కావాలి!

నాన్న ఆఫీసరయ్యాడు — నాన్నకేం కావాలి?

మేమంతా నాన్న వాళ్ళమేగా! మాకన్నీ ఉంటే నాన్నకున్నట్టే!"

అనుకున్నాళ్ళకి నాన్న అంతకుముందు రెండు నెలలుగా... అక్టింగుగా ఆఫీసరు చేసిన డబ్బు ఐదువందలూ ... ఒకసారి కురిశాయి!

అన్నయ్య ఆ వేళ వంద రూపాయలూ పెట్టి వాచీ కొనుక్కున్నాడు! తమ్ముడు ఆ వేళ వందరూపాయలూ పెట్టి సైకిలు కొనుక్కున్నాడు! అమ్మ ఆ వేళ నూటయాభై రూపాయలు పెట్టి గొలుసు కొనుక్కుంది! చిట్టి చెల్లికి మిగతా యాభై పెట్టి చిన్న గొలుసు కొనేసింది అమ్మ! ఇంక తన వాటాకి మిగిలింది వంద! కాళ్లు దల్లబడ్డాయి! కళ్లు చెమ్మగిల్లాయి! వందరూపాయలకెవడిస్తాడు...వీణ? అమ్మ - వెళ్లక తొందరగాను. ఆ వందాకూడా ఆరిపోతే...! అసలుకే మోసం వస్తుంది తొందర పెటింది. తనకి.. వీణ వద్దన్నా! ఎవరూ వినేస్థితిలో కూడా లేరు!...

తండ్రి వెంటబెట్టుకెళ్ళాడు బజార్లన్నీ తిరిగాం! దుకాణాలన్నీ దూరాం! వీణలన్నీ మాశాం! తంజావూరు వీణ తాహతుకి మించిపోయింది! మూడువందలు... రెండు వందల యాభైకి...రకరకాలున్నాయి! బేరానికెక్కడా మూర సంగులేదు! తలవంగిపోయింది...

"ఇక్కడన్నీ ఖరీదైనవే ఉంటాయి! చూపించమంటారా?" గుమ్మంలోంచి గిరగా చెబుతున్నాడా దుకాణదారుడు వీణలు

(42-వ పేజీ చూడండి)

స్కినడెక్స్
గజ్జి, దురదలు, పుండ్లు మొ॥
చర్మవ్యాధులకు దివ్యాంజనము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మద్రాసు-30.

# ★ తంజావూరు వీణ ★

(27 వ-పేజీ తరువాయి)

చూపించకుండా నే!" తల కొట్టేసినట్లని పించింది!"

"అదే చూపించబున్నాడు! పిచ్చయ్య భాగవతార్... ఆ రసికుడు ఒకసారి వీణ తీసి మధుర స్వప్నాల్లో మత్తెక్కింపజేసే రాగ తరంగాలలో అనురాగ వీచికాలు మిళితం చేస్తూ హృదయ వాంఛల్ని లాగేస్తున్నాడు వీణ మీటుతో పాటు! మనిషిలో పత్తావుంది...... కాని సంస్కారం లేదు. ఛీ!...గొప్ప కళాకారుడే!.... కళాకారులకే వికారా లుంటాయేమో! ఛ! ఏమిటలా నీచ గుణాలు విసిరేస్తున్నాడు! ఈ కళాకారులంతా యింతే నేమో! రాగంలో రసికత్వమంతా రంగరించేస్తూ.... వెధవ...వికారాలూ వీడూను....ఉత్త.... చూపుల సుందరుడు—ఇక్కడినుంచీ వెళ్ళిపోతే బాగుణు! ఎక్కడికి వెళ్ళినా పాడు గోల.... ఈ వెధవలందరూ కాంతదాసులే! సిగ్గులేని వెధవలు....వీళ్ళకి మాత్రం...అక్కచెల్లెళ్లు లేరూ? పెళ్లాలు లేరూ? భార్యలు.... మాత్రం బయటికి రాకూడదూ? వెధవ అధికారాలూ వీళ్ళూనూ! తను గబగబా చీడీలు దిగేసింది దుర్గ. తలవంచేసుకుని వెనక్కి తిరిగి చూడకుండా సందుమళ్ళేసింది! అమ్మయ్య!... కాస్త ఊపిరి పీల్చింది!...

"నాకు వీణవొద్దు. ఇంటి కెళ్ళిపోదాం నాన్నా!....

"ఇంకొక్క కొట్టుందిగా! అదికూడా చూసి మరి వెడదాం! యింటికి?" నాన్నారు మళ్ళీ ఆ చివరి కొట్టులోకి దూరారు.

ఆ దుకాణంలో "బొబ్బిలి వీణ లున్నాయి! చాలా మేలిరకం వే ఉన్నాయి! బొబ్బిలివాళ్ళంతా ఇవే కొనుక్కుంటారు." దుకాణదారుడు చెప్పడానికి ప్రారంభించాడు.

"ఖరీదెంత?" నాన్న ప్రశ్నించేశారు.

బొల్లి
మహాపాడ. సమస్త చర్మవ్యాధులకు అమోఘ చికిత్స
క్యాటలాగు సెలవా ఉచితం
జి.వి.రెడ్డి & కో రిజిష్టర్డ్
భాస్కరాశ్రమము గోపాలపురం తూర్పుగోదావరిజిల్లా

నాన్నకి కావలసింది...ఖరీదు! నాకొక్క కావలసింది...వీణ!"

"చాలా చవకంగానే ఉంటుంది లెండి! మీకు కిట్టుబాటులోనే ఉంటుంది...ఒక్క నూటయాభై!..." వెధవ చవకయూ వీడూను ...నాన్న తలదించేశాడు.

అనుకున్నదానికన్నా! ఒక్క యాభైయ్యే యెక్కువ! ఆ యాభైనీ... ఒక్క యాభైనీ...ఎన్నిసార్లు లెక్కపెట్టాలి? దుర్గకి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి!

నాన్న నూటయాభై రక్తపు చుక్కల్ని లెక్కపెడితేనే గానీ తన మధుర స్వప్నాలోని...తన తియ్యని కోరికలు నెరవేరవు. ఒక్కటే...ఒక్క కోరిక...తియ్యనికోరిక!

దుర్గకి దుఃఖం వచ్చేస్తోంది. రోడ్డుమీద ఎవరైనా చూస్తే ఏమనుకుంటారు? ఛ! అబ్బ!! ఈ వేళ యెంత గడ్డుదినం? తల బ్రద్దలైపోతూ...ఉంది. ఆ కొట్టువాడు అలా ఎందుకనాలి? నూటయాభైకి తక్కువ వీణలేమిటండీ? కూరగాయల్లా బేరమాడుతున్నారు!" అన్నాడు ఎంత అవమానం...

"ఆ వేళ తన పెళ్ళి చూపుల కొచ్చిన వాయన కూడా—కనీసం మూడు వేలేనా లేందే బి ఏ చదువుకున్న పెళ్ళికొడుకెలా గొస్తాడండీ!" అన్నాడు. తను ఈ పాళంగా యెక్కడే—చచ్చిపోతే!......దావానలం హృదయాన్ని దహించేస్తూంది. మళ్లీ యింటికి ఏ మొహం పెట్టుకుని వెళుతుందీ? అన్నయ్య వాచీ కొనుక్కున్నాడు! తమ్ముడు సైకిలు కొనుక్కున్నాడు! అమ్మ గొలుసు చేయించుకుంది! తనో?......

ఉట్టి చేతులతో...ఉబుకుతున్న ఉప్పెనతో...మండిపోతూన్న...మనస్సుతో... తీరని కోరికతో...బాయని బాధతో... ఈడుపు కాళ్లతో...ఏడుపు ముఖంతో... భగ్నహృదయంతో...బయలుదేరింది!...

బజారునిండా....మంచి వీణలున్నాయి! బ్యాంకులనిండా మూలుగుతూన్న ధనముంది! తన హృదయంనిండా తీరని తీయని కోరికలున్నాయి!

గుమ్మంలో అడుగుపెట్టింది!...

"వీధి గుమ్మంలోనే సైకిలెక్కి ఒక అడుగు అరుగు మీదా...మరొక అడుగు సైకిలుమీదా ఉంచి, ఏమే, అక్కా! రిక్త హస్తాలతో దయచేస్తున్నా రేం?" దర్జాగా అన్నాడు తల ఊపుతూ......

"ఏమే, చెల్లీ! రాత్రి తొమ్మిదిన్నర అయింది! వీణలు నచ్చలేదా? బేరం కుదరలేదా?" అంటూ ఆలస్యానికి సానుభూతి చూపిస్తూ వాచీకేసి చూశాడు అన్నయ్య

**అరుదు:** ఒకరి కిచ్చేది మరువగలవారు, ఒక రిచ్చేది మరువలేని వారు.

విజయగర్వంతో!

దుర్గకి దుఃఖం పొర్లుకొచ్చింది!...

గుమ్మంలో అడుగు పెట్టేటప్పటికి వరద ప్రవాహం కట్టలు తెంచుకుంది!

ఒక్కమాటు పట్టెమంచం మీద పడిపోయింది! ఉక్రోషాన్ని వెళ్లగ్రక్కుకుందుకు.

ఒక్కటే...ఒక్క...కోరిక....తియ్యని కోరిక...తంజావూరు వీణ తల్చుకుంటే తన్మయమైపోతుంది! ఒక్కక్షణం దుర్గమమైన ప్రాపంచిక వృత్తిమంతా మరిచిపోయి...మళ్లీ ఒక్కసారి నిర్వికారావస్థ. అనుభవించింది!

అందరు అన్నాలు తింటున్నారు.

"అన్నానికి రావే?" అమ్మ పిల్చింది!

"తనకు అన్నమెందుకు?" కోరికలతోటే కడుపు నిండి పోయింది. అంతా ఆవకాయ అన్నం కలుపుకుని తింటున్నారు. అబ్బ! అంతా నాన్న నెత్తురుతో తడిసిన అన్నం! నాన్న రక్తపు చుక్కలతో రంగరిస్తేనే కానీ తీరని తన తీయని కోరికలు!

ఛ! తనకి వీణ అక్కరలేదు. తనకిప్పుడు కోరికలే లేవు! హృదయకుహరంలో పెట్టెలోనుంచి తన నెత్తురు చుక్కల్లోనే రంగరించి చేసుకుంటుంది తనకోరింల్ని!

అది తియ్యని కోరిక
ఇది తీరని కసి!
అంతులేని ఆవేదన
ఆశలేని హృదయాల
కరుడు గట్టిన గుండె. ★

